క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ బావులకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు పట్టణ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నట్లు తెలిపారు.

సౌజన్యకు డాక్టరేట్



భువనగిరి(వలిగొండ): మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎడవెల్లి సౌజన్యకు డాక్టరేట్ లభించింది. ఇంపాక్ట్ ఆఫ్ ఉమెన్ రిసోర్స్ ప్రాక్టిసెస్ ఆన్ఎంప్లాయిస్ జాబ్ సాటిస్ఫాక్షన్ ఇన్ సెలెక్ట్ ఫార్మసుటికల్స్ కంపెనీస్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై ప్రొఫెసర్ జహంగీర్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. పరిశోధన పూర్తి కావడంతో ఆమెకు ఓయూ నుంచి డాక్టరేట్ పట్టాను పొందారు.

ఉత్తమ కంది రైతుగా మహేందర్‌రెడ్డి



ప్రశంసాపత్రం అందుకుంటున్న మహేందర్‌రెడ్డి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడేనికి చెందిన కొణతం మహేందర్‌రెడ్డి ఉత్తమ కంది సాగు రైతుగా ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్‌కు చెందిన కేంద్రీయ మెట్ట వ్యవసాయ సాగు పరిశోధన సంస్థ (ఐసీఏఆర్) పీఆర్జీ 176 రకం కంది పంట సాగు చేసి మంచి దిగుబడులు సాధించారు. ఇందుకు గాను ఆయనను ఉత్తమ రైతుగా ఎంపిక చేసి సోమవారం ప్రశంసాపత్రం అందజేశారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ఎంపీపీ గుత్త ఉమదేవిప్రేంచందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీటీసీ ఈసం యాదయ్య, గుత్త శేఖర్ రెడ్డి, ప్రేంచందర్‌రెడ్డి, ఏపూరి సతీష్, నర్సింహ, నోముల మాధవరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు సన్మార్గంలో నడవాలి

ఆలేరురూరల్ : విద్యార్థులు సన్మార్గంలో నడవాలని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత అన్నారు. పట్టణ కేంద్రంలోరి శ్రీరామకృష్ణ విద్యాలయంలో సోమవారం జరిగిన రామకృష్ణ పరమహంస జయంతి, పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బండి రాజుల శంకర్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, రంగయ్య, రమేష్, సిద్దులు రమేష్, జయమ్మ, అన్నపూర్ణ, పావని, దీపిక, కవిత, సరస్వతి, లలిత, శ్వేత, భవాని పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 21న నిర్వహించనున్న విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయాలని పలువురు బీజేపీ నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కాధూరి అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, అశోక్ గౌడ్, జవహర్, రాఘవుల నరేందర్, చిత్తర్ల కృష్ణ, బొమ్మగాని రాజమణి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

తుర్కపల్లి: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిన్నలక్ష్మాపూర్ గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరినాయక్, రాజేశ్‌నాయక్ పాల్గొన్నారు.

భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీపాటిమీది ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీసోమనాథక్షేత్ర భవనం, యోగాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీసోమనాథమహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయ, మాణిక్యం, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ్మ, నర్సింహ, మండలోజు సుభాష్‌చారి, గట్టు ప్రభాకర్, రాంరెడ్డి, ఊర కృష్ణమూర్తి, నర్సింహ పాల్గొన్నారు.

సాక్షి గణపతి విగ్రహావిష్కరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని శివాలయంలో ఏర్పాటు చేసిన సాక్షి గణపతి విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, దాత కానుగు నర్సింహ, సుర్వి నర్సింహ, కుక్కల నర్సింహ, శంకర్, శ్రీరాములు, దాసు, సురేందర్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



యాదగిరిగుట్ట: ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



భూదాన్‌పోచంపల్లి : శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



భువనగిరి : శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పూస శ్రీనివాస్



ఆలేరురూరల్ : శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : గ్రంథాలయంలో..

భువనగిరి : ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో శివసేన పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక జై భవానీ చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శివాజీ జయంతి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్, కేశవులు, ఎన్వీ రావు, ఊదరి బాలమల్లేష్, బండారి సుమన్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయిలి సందీప్, పాశికంటి సంపత్, పేరపు ఆనంద్, మైదం భాస్కర్, వినయ్, అనిల్, అరవింద్, వనీత్ తదితరులు పాల్గొన్నారు.

‘గుట్ట’లో ఛత్రపతి శివాజీ జయంతి

యాదగిరిగుట్ట: పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త గుండ్లపల్లి నుంచి యాదగిరిపల్లి వరకు శివాజీ మహారాజ్ విగ్రహంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కర్రె ప్రవీణ్ కురుమ, రాఘవుల సాయి కిరణ్, కంసాని హరీష్, గీస ఆనంద్, బుచ్చి బాబు, సుధగాని శివ, శ్రీశైలం, కర్రె శ్యామ్, శరత్ రెడ్డి, ధారల కిట్టు, గణేష్, ఉపేందర్ రెడ్డి, జెల్లా భాను, సందే శివ, బొమ్మనమైన ప్రవీణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ :పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఆలె చిరంజీవి, ఏపీఎఫ్ చైర్మన్ దుబ్బాక ఆకాష్‌రెడ్డిలు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీసేన అధ్యక్షుడు అక్కెనపల్లి శివాజీ, ప్రతినిధులు చినుకని యువరాజ్, మలిగె ఉదయ్, బాతరాజు భాను, బాతరాజు మహేష్, పాపని సాయి, మలిగె సంతోష్, బాతరాజు సాయి, కేతరాజు మహేష్, పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివాకర్‌రెడ్డి, గంగాపురం రమేష్, విజయ్‌రెడ్డి, నవీన్, మధు, సాయి, ప్రసాద్, వెంకటస్వామి, రాజాచారి, శేఖర్, రాజు, బాలు, మహేష్, మణి, రాజు పాల్గొన్నారు.

రామారంలో శివాజీ విగ్రహావిష్కరణ

మండలంలోని రామారం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ సహకారంతో నిర్మించిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈరసరపు యాదగిరి గౌడ్, ద్యాప కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, జనగాం ఉపేందర్‌రెడ్డి, అట్ల విష్ణువర్ధన్ రెడ్డి, అండెం వెంకట్‌రెడ్డి, దొడ్డబోయిన నరేష్, కొండల్‌రెడ్డి, సురేష్, మచ్చ నాగిరెడ్డి, నరేష్‌రెడ్డి, కన్నెబోయిన యాదగిరి, భిక్షపతి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని చింతలగడ్డ చౌరస్తాలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధు, మల్లికార్జున్, శివాజీ యువసే సభ్యులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, ఛత్రపతి శివాజీ అభిమానులు బోడ బాబురావు, కోమటి జనార్దన్, అన్నందాసు మత్స్యగిరి, కోమటి అనిల్, చిలుకమర్రి బాబుచారి, మారబోయిన నాగరాజు, జినుకల మత్స్యగిరి, గౌస్, శ్రీను, ఉమేష్, రవి, నరేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి విగ్రహ ఏర్పాటు కమిటీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షుడు కండె అరుణ్‌కుమార్, అంకం సాయి, మహేందర్, ప్రభాకర్, ఎర్రగొల్ల శేఖర్, నిఖిల్, ప్రవీణ్, పెద్దల సుధాకర్, అరవింద్, భానుచందర్, అనిల్, శివచారి, గణేశ్, నరేందర్, ప్రవీణ్, రామకృష్ణ, రజనీకాంత్, జయసూర్య, నవీన్, నవీన్, వంగూరి సిద్దు, బిట్ల గణేశ్ పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఎన్నం శివకుమార్, కటకం తుకారాం, గంజి బస్వలింగం, ఎలగందుల నర్సింహ, బల్ల దుర్వాసులు, డబ్బీకార్ సాహేశ్, ఏలే శ్రీనివాస్, తండ రమేశ్, సీత లక్ష్మణ్, వంగూరి రాజు, జి. వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, శివాజి యూత్ అసోషియోషన్ అధ్యక్షుడు కోరె మల్లేశం, మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండెగాని అయిలయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధాకర్ రెడ్డి , ఉట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, గౌటే లక్ష్మణ్, ఎర్రగోకుల జస్వంత్, నెమిలే మహేందర్ గౌడ్, చల్మలపల్లి లక్ష్మణ్, కాయితి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. పోడు సాగు రైతులకు పోడుపట్టాలివ్వాలన్నారు. తండాలన గ్రామ పంచాయతీని రెవెన్యూ పంచాయతీలుగా మార్చాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల రక్షణ కోసం పోరాటాలు చేయాలన్నారు. అనంతరం జిల్లా తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భానోతు రాజేందర్ నాయక్, కార్యదర్శిగా రాంచందర్, సహాయ కార్యదర్శిగా శీను ఉపాధ్యక్షుడిగా కిషన్, రెడ్డి నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు రాజేందర్ నాయక్, రామచందర్ శ్రీను నాయక్, కిషన్ నాయక్, రెడ్డి నాయక్ లక్పతి విటల్ మోహన్ సుశీల, దుర్గయ్య పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ 13వ వార్డులో గుర్రాల లక్ష్మమ్మలక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్.మంజుల మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, జహంగీర్, రవికుమార్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు మార్గదర్శి సంత్ సేవాలాల్



తుర్కపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

తుర్కపల్లి : గిరిజనులకు మార్గదర్శి సంత్ సేవాలాల్ అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం గిరిజను ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలా ల్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22 తేదిన యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్‌లో దేవనాయకుల మర్రి వద్ద నిర్వహించనున్న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో బంజరాలు పెద్ద ఎత్తున్న పాల్గొనాలన్నారు. అనంతరం చిన్నలక్ష్మాపూర్‌లో శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, హరిశంకర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీఓ ఇన్నారెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, రాజేశ్‌నాయక్, మాజీ ఎంపీపీ బబూరి రవీంద్రనాథ్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, కొమ్మిరిశెట్టి నర్సింహులు, బాబునాయక్, సురేశ్‌నాయక్, బిచ్చునాయక్, రమేశ్‌నాయక్, మంజుల మహేందర్, భాస్కర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బద్దూనాయక్, హరినాయక్ , సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

రాజాపేట : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని బేగంపేటలో సోమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పాముకుంట గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, బాలరాజు, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, నరేష్, సత్యనారాయణ, పాండు, వీరయ్య, చిన్నపోచయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



వలిగొండ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భువనగిరి (వలిగొండ) : మండలంలోని వర్కట్‌పల్లి గ్రామ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా , అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనీఫ్ అహ్మద్, ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసులు, స్వప్న, కిష్టయ్య, గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంకణాలగూడెంలో..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కంకణాలగూడెం హరిజనవాడలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా వ్యహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాలగోని యాదయ్య, విజయ్‌కుమార్, లోకేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : కంకణాలగూడెం ప్రాథమిక పాఠశాలలో..

విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను సోమవారం విద్యాశాఖ అధికారుల బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు టి. గోపాల్, వెంకటేశ్వర్లు, గిరివర్ధన్, ప్రధానోపాధ్యాయులు రహీమున్నీసా, ఉపాధ్యాయులు శివాజీ, రాములు, రవికుమార్, దామోదర్, శర్వాణి, కల్యాణి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల అంతర్గత మూల్యాంకన మార్కులను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారుల బృందం పరిశీలించారు. కార్యక్రమంలో రాజాపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విషయ నిపుణులు మహేష్, విష్ణు పాల్గొన్నారు.

కనులపండువగా మార్కండేశ్వర స్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సీత వంశస్తుల ఆధ్వర్యంలో పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలు, మహిళల కోలా టాల మధ్య పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తడక వెంకటేశం, సీత సత్యనారాయణ, ఆంజనేయులు, సీత దామోదర్, వెంకటేశం, లక్ష్మణ్, పాండు, శ్రవన్, కృష్ణ, సుధాకర్, చండీకేశ్వర్, చంద్రశేఖర్, బాలరాజు, రాజారమేశ్, భారత బాలరత్నం, రమేశ్, యాదగిరి, కృష్ణ, యాదగిరి, సిద్దిరాములు, యాదగిరి, బాల్‌నర్సింహ పాల్గొన్నారు.


సమాజ నిర్మాణంలో సాహితీవేత్తల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : సమాజ నిర్మాణంలో సాహితీవేత్తల పాత్ర కీలకమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం వెల్లంకి గ్రామంలో డాక్టర్ కూరెళ్ల గ్రంథాలయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలు యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కవుల రచనలు ప్రజలను మేల్కొలిపే విధంగా ఉండాలన్నారు. సంస్థ అధ్యక్షుడు కూరెళ్ల నర్సింహాచారి అధ్యక్షతన జరిగిన సదస్సులో గ్రంథాలయ వ్యవస్థాపకుడు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, ప్రముఖకవి విమర్శకులు డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ ఏనుగు రఘు, బెల్లి యాదయ్య ,తండు క్రిష్ణ కౌండిన్య, మహిళాభారతి అధ్యక్షురాలు డాక్టర్ దాసోజు పద్మావతి, కూరెళ్ల నర్మద, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అనసూయ పాల్గొన్నారు.

నేటినుంచి ఆలయ పునః ప్రారంభ వేడుకలు



వేడుకలకు ముస్తాబైన ఆలయం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరకున్న శ్రీ కనకదుర్గ ఆలయాన్ని గ్రామానికి చెందిన ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందిని దంపతులు సుమారు రూ.5కోట్లు ఖర్చు చేసి మూడేళ్ల క్రితం ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. పునర్నిర్మాణ పనులు ఇటీవల పూర్తి కాగా మంగళవారం నుంచి ఆలయ పునః ప్రారంభ వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

రాజాపేట : మండలంలోని చిన్న మేడారం జాతర ఏర్పాట్లను సోమవారం ఎక్సైజ్ సీఐ దీపిక పరిశీలించారు. చిన్నమేడారంలో మద్యం టెండర్లు నిర్వహించారన్న ఆరోపణలపై విచారణ చేశారు. జాతరలో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట తహసీల్దార్ దామోదర్, ఎస్సై నిరోష, పోలీస్ సిబ్బంది బాలరాజు, ఉప్పలయ్య, మంజుల, విజయలక్ష్మి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి (వలిగొండ) : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి సుధీర్‌బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రుకోధర్, ఆంజనేయులు, రాఘవేందర్, క్రాంతి, వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు సోమవారం రూ.5వేల విలువ గల పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అరవిందరాయిడు, లైబ్రరీ ఇంచార్జీ అశోక్‌రెడ్డి, ఎస్‌వీఎం స్కూల్ ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, యాస కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గుండాల : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పాఠశాల పూర్వ విద్యార్థి ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామీణ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ద్యాప కృష్ణారెడ్డి, ఎంపీటీసీ కొర్న నరేష్, దశరథ గుప్తా, ఎస్ఐ యాకన్న, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, అమర్, బాలరాజు, సిరాజోద్దీన్, వెంకన్న, రవికుమార్, నరేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సంస్థాన్ నారాయణపురం ఎస్ఐగా జగన్

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంగా ఎస్ఐగా జగన్‌ను నియమిస్తూ సోమవారం రాచకొండ పోలీస్ కమిషనర్ తరణ్‌జోషి ఉత్వరులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ రాఘవేంద్రను స్పెషల్ బ్రాంచికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భవిత కేంద్రం తనిఖీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సహిత విద్యా సెక్టోరియల్ జిల్లా అధికారి పెసరు లింగారెడ్డి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌లు మారుపాక భాస్కర్, రామచంద్రు, ఫిజియోథెరపిస్ట్ రమేష్ పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ గౌడ కులస్తులకే ఇవ్వాలి

మోత్కూరు : భువనగిరి ఎంపీ టికెట్ గౌడ కులస్తులకే ఇవ్వాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గీత కార్మికులు, గౌడ ఉద్యోగులు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మొల్కపురి శ్రీకాంత్ ,మధుసూదన్, బీసు సత్తయ్య, రాచకొండ బాలరాజు, గసగాని కృష్ణ, బుర్ర యాదగిరి, మెరుగు యాదగిరి, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ స భ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సోమవారం ఆ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని మద్దెపురం బాల్‌నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ, వెంకటేశ్, కృష్ణ, చంద్రయ్య, ఐలయ్య, వెంకటేశ్, భాస్కర్, రహమాన్, రమేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రాచీన శివాలయం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను సోమవారం పలువురు దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ప్రేమ్ చందర్‌రెడ్డి, పాలకూర్ల గిరి, కేశవులు, జవహర్, వెంకటేష్, ఏపూరి సతీష్, నర్సింహ, నాగరాజు, రమేష్, బాలకృష్ణ, జనార్దన్ పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను పరిరక్షించాలి

చౌటుప్పల్ : కబ్జాకు గురవుతున్న వక్ఫ్ భూములను పరిరక్షించాలని వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖాన భవనంలో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.హన్నుభాయ్, ఎండీ.పాష, ఎండీ.గౌస్, లతీఫ్, ఖలీల్ పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఎన్నిక

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను సోమవారం నిర్వహించారు. 33 మంది సభ్యులకు 20 మంది సభ్యులు హాజరైనట్లు ఎన్నికల అధికారి ఎస్.కె.ఫరీద్ అహ్మద్ తెలిపారు. అధ్యక్షుడిగా గుబ్బ సైదులు, ఉపాధ్యక్షుడిగా తాళ్ల వీరయ్య, కార్యదర్శిగా గుబ్బ యాదయ్య, సభ్యులుగా గుబ్బ వీరమ్మ, గుబ్బ భారతమ్మ, గుబ్బ మల్లయ్య, గుబ్బ సమ్మయ్య, తాళ్ల మయ్యయ్య, తాళ్ల వీరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ పునః ప్రారంభం సందర్భంగా సోమవారం ఆలయ విమాన గోపుర, ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిదండి రామానుజ దేవనాథ జీయర్‌స్వామి, మాజీ జెడ్పీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, రైతుసమితి మండల కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, దేవదాయశాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, ఆలయ చైర్మన్ లక్ష్మీపద్మావతిశ్రీనివాస్, ఈఓ నరేందర్‌రెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో సోమవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆ యన పాల్గొని మాట్లాడారు. బిల్లుల కోసం తాజా మాజీ సర్పంచ్‌లు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. సమావేశంలో కృష్ణారెడ్డి, సైదులు, వెంకటేశం, సంజీవరెడ్డి, కిష్టయ్య,రాంరెడ్డి,మధుకృష్ణ, శ్రీ నివాస్, శ్రీశైలం, యాదయ్య పాల్గొన్నారు.

ఎస్ఐ, ఎంపీడీఓకు సన్మానం



ఎస్ఐ, ఎంపీడీఓను సన్మానిస్తున్న ఎంపీపీ

భూదాన్‌పోచంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బదిలీపై వెళ్తున్న ఎస్ఐ విక్రమ్ రెడ్డిని, ఎంపీడీఓ బాలశంకర్‌ను ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సూపరిండెంట్ చంద్రమౌళి, ఎంపీఓ మాజిద్, సామ రవీందర్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, ఏఈ వెంకటేశం, ఏఓ ఏజాజ్ అలీఖాన్, అపర్ణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.